

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 8 డిసెంబర్ 2025 పేజీలు 8


## ఉచిత టెట్ సైకాలజీ కోచింగ్ ప్రారంభం శిక్షణ కి అనూహ్య స్పందన




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఆదివారం ప్రభుత్వ బీ.ఈ.డీ కళాశాలలో మహబూబ్నగర్ జిల్లా విద్యాశాఖ మరియు బీఈడీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకాలజీ ఉచిత కోచింగ్ ని బి ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందురాజులు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అధ్యాపకుడు జనార్దన్ రెడ్డి ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణకు ఉమ్మడి జిల్లా నుండి 70 కి పైగా ప్రభుత్వ ఉపాధ్యాలు మరియు నిరుద్యోగులు , కళాశాల పూర్వ విద్యార్థులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల పర్యవేక్షణ అధికారి రామకృష్ణ, ఎ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ మరియు కళాశాల ప్రిన్సిపల్, నారాయణపేట జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎం గోవిందరాజు పాల్గొన్నారు. ఏ ఎం ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ,టెట్ తో పాటు ఇప్పుడు రాబోయే హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ నింపడానికి ప్రతి ఉపాధ్యునికి సైకాలజీ తెలిసి ఉండడం చాలా అవసరమని తెలిపారు. గోవిందరాజు మాట్లాడుతూ ,ప్రస్తుత కాలం లో అందరూ విధిగా టెట్ క్వాలిఫై కావాలని ఎవరూ ఇబ్బంది పడవద్దని కళాశాలలో సైకలజీ బోధనలో సుదీర్ఘ అనుభవం ఉన్న శ్రీ జనార్ధన్ రెడ్డి ఇలా ఉచితంగా చెప్పడానికి ముందుకు రావడం హర్షణీయమని అలాగే పర్యవేక్షకులు అన్ని ఏర్పాట్లు చేశారని అభినందించారు. పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ మొదటి క్లాస్ తో మాకు సైకాలజీ అంటే ఉన్న బయము పోయిందని ఇలాగే సిలబస్ పూర్తి అయ్యేవరకు తరగతులు నిర్వహించాలని కోరారు.

## సర్పంచ్ గా అవకాశమివ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.

### తర్నికల్ సర్పంచ్ అభ్యర్థి చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి.

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ఈ ఎన్నికల్లో సర్పంచిగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తర్నికల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చెన్ రెడ్డి వరలక్ష్మి, పవన్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆమె పేర్కొన్నారు, ప్రభుత్వ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ఆమె తెలిపారు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి పెడతానని ఆమె వివరించారు, ప్రజలకు తమపై నమ్మకం ఉన్నదని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి అంటే ఎంతో చేసి చూపిస్తానని వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచి అభ్యర్థి చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు.

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా నారికేళ పడిపూజ



**మక్తల్ సూర్య న్యూస్** : పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నారీకేళ గురుస్వామి పడిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. నారీకేళ గురుస్వామి పసుల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురుస్వాములు అశోక్ గౌడ్, తాళంపల్లి అనిల్ దిశా నిర్దేశనంలో ...స్వామి వారికి పడి పూజ, పంచామృత అభిషేకం, అష్టోత్తరం, మహా మంగళ హారతి చేపట్టారు. అనంతరం శబరీగిరీశుడికి నైవేద్యం సమర్పించి, మాలధారులకు , సివిల్ స్వాములకు బిక్ష ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా నీలగౌడ్ గురుస్వామి, విజయ్ స్వామి ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్ప స్వామి భజన గీతాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో స్వాములు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పని చేయాలి

### డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పరిధిలో జరుగనున్న గ్రామపంచా యతీ ఎన్నికలను శాంతియు తంగా, పారదర్శకంగా, చట్టబ ద్ధంగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తించే నారాయ ణపేట సర్కిల్ పోలీసులకు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిం చారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబం ధనల లోబడి పనిచేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు శివశం కర్, రాజేందర్ రెడ్డి లు హాజరై, పోలీసు సిబ్బందికి ఎన్నికల సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలు, ఎన్నికల కమీషన్ ఆదేశాలు, ప్రవర్తనా నియమావళి పై, ఎన్నికల సమయంలో పోలీసులు ఏం పనులు చేయాలి, ఏలాంటి పనులు చేయకూడదు అనే విషయాల పై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులు అప్ర మత్తంగా ఉంటూ, రాజకీయ పార్టీలతో పక్షపాతం లేని విధంగా, చట్టపరంగా వ్యవ హరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలింగ్ సెంటర్‌ల వద్ద అనుమానా స్పద వ్యక్తులు, అక్రమంగా డబ్బు, మద్యం, బహుమ తుల పంపిణీ, ఓటర్లకు బెది రింపులు వంటి సంఘటనలు గమనిస్తే వెంటనేచట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రా లకు వచ్చిన ఓటర్లకు పూర్తి రక్షణ, భద్రత సహకారం అందిస్తూ శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఏవైనా రాజకీయ పార్టీల ఒత్తిళ్లకు లోనుకా కుండా, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి అని స్పష్టం చేశారు. ఓటు ప్రదేశాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 ఐ పి ఎస్ ) సెక్షన్, డ్రై డే, ప్రత్యేక నిబంధనలు, మహిళా భద్రత వంటి అంశాలపైవివరించారు. సీసీ కెమెరాలు ద్వారా నిఘా ఉంచాలని, ఎలాంటి గొడవ లు జరిగే ఆస్కారం ఉన్న గొడవలు జరుగుతున్న వెంట నే పై అధికారులకు నివేదించా లని సూచించారు.

**పోలీసులు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు....** చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే కేసులు నమోదు చేయాలని. పోలింగ్ స్టేషన్ల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ప్రచార నిషేధం, గుంపులు గుంపులుగా ఉండ కుండా చూడాలని తెలిపారు. ఓటర్లపై ఒత్తిడి, ప్రలోభాలకు అవకాశమివ్వకుండా కట్టు దిట్టమైన పర్యవేక్షణ ఉండా లని అన్నారు. ఎటువంటి వివాదాలు తలెత్తినా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో తగిన శ్రద్ధ, క్రమశిక్షణ, సమయ పాలన, యూనిఫామ్ నిట్ టర్నవట్ ధరించాలని తెలి పారు. శాంతిభద్రతల పరిర క్షణ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో సీఐ లు శివశంకర్, రాజేందర్ రెడ్డి, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, పోలీసు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేరపళ్ళ గ్రామంలో 5 వార్డులు ఏకగ్రీవం సన్మాంచిన మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాజీ డిసీసీ అధ్యకులు కుంభం శివకుమార్ రెడ్డి ఆశీస్సులతో పేరపళ్ళ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 5 వార్డులలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు పంచాయతీ ఎన్నికలలో భాగంగా పేరపళ్ళ గ్రామం బీసీ జనరల్ కు కేటాయించబడింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుడు మిద్దెమీది అంజప్ప సర్పంచ్ గా పోటీ లో ఉన్నడాన్నారు గ్రామంలో మొత్తం 10 వార్డులు ఉండగా 5 వార్డులకు సభ్యులను కావడం జరిగింది ఏకగ్రీవంగా ఎన్నికైన 1వ వార్డు దాసరి అంజి, 3వ వార్డు ఆవిటి అనురాధ, 5వ వార్డు బాలదేవమ్మ, 7వ వార్డు పిల్లికండ్ల బాలమని,8వ వార్డు బుద్దనోళ్ల లక్ష్మీ లను మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి సన్మానించారు. ఈ నెల 14న జరిగే ఎన్నికలలో సర్పంచ్ తో పాటు మిగతా 5 వార్డులను గెలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శంకర్ గారు, నర్సింహులు గౌడ్ గ్రామ అధ్యక్షుడు వెంకటప్ప , జైపాల్ రెడ్డి జనార్ధన్ రెడ్డి , బాల్ రాజు మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి మద్దతు దారులను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసిన బిజెపి మద్దతు దారులను ప్రతి ఒక్కరినీ గెలిపించే బాధ్యత బిజెపి నాయకులు కార్యకర్తలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా బిజెపి అద్యక్షుడు కొండా సత్య యాదవ్ ఒక ప్రకటనలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్త లు ప్రజా ప్రతినిధు లు అయ్యే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుంద ని, అవకాశం ఉన్న ప్రతి బీజేపీ కార్యకర్త పోటీ చేసిన స్థానాల్లో సమిష్టిగా పనిచేసి ఎన్నికల్లో గెలిపించి వారిని ప్రజా ప్రతినిధులను చేయాలని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతా లను, ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ప్రతి పల్లెలో జరుగుతున్న అభివృద్ధి కేంద్రం నిధులతోనే నని రాష్ట్రం ఒక్క రూపాయి ఇవ్వలేదని వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం అని ప్రతి ఒక్కరు అప్రమ త్తంగా ఉండి బీజేపీ బలపరి చిన అభ్యర్థులను గెలిపించా లని కోరారు.

## శిశు మందిర్ లో జిల్లా స్థాయి ఖేల్ ఖూద్ పోటీలు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట మండలం కోటకొండ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం జిల్లా స్థాయి ఖేల్ కూద్ పోటీలను నిర్వహించారు.పోటీలను పాఠశాల అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి శిశు మందిరాలు సంస్కృతితో కూడిన విద్య అందిస్తూ విద్యార్థుల దేహ దారుఢ్యం,మానసిక వికాసం కోసం ఖేల్ ఖూడ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇక్కడ పోటీల్లో గెలిచిన విద్యార్థులు కల్వకుర్తి లో ఈ నెల 26,27 తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి కెంచె శ్రీనివాసులు, విభాగ్ కార్యదర్శి కుంటి ఎల్లప్ప వివిధ పాఠశాలల ప్రధాన చార్యులు, జిల్లా పరిషత్ హై స్కూల్ పి. ఇ. టి రమణ , 50 మంది ఆచార్య మాతాజీలు 486 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి జోరుగా సాగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఇప్పటికే పలు గ్రామాలలో ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు మెంబర్లు

**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల రెండవ విడత ఎలక్షన్ పోలింగ్ ఈనెల 14న గురువారం రోజు జరగనున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే పలు గ్రామాలలో ఇప్పటికే సర్పంచులు మరియు వార్డు మెంబర్లు ఏకగ్రీవమైనప్పటికీ మిగతా గ్రామాలలో ఫోటా పోటీగా, ఉండబోతుందని విశ్వసనీయ సమాచారం. చాలా గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు తమ ఊర్లను మేమంటే మేము అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా... ముశ్రీఫా గ్రామ సర్పంచ్ అభ్యర్థి వెంకటమ్మ...



**కోస్గి సూర్యన్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ముశ్రీఫ్పా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిట్లపల్లి వెంకటమ్మ ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఆదివారం గ్రామ పంచాయతీ పరిధిలోని 4,5,6,7 వార్డులలో అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి చిట్లపల్లి వెంకటమ్మ ఇంటింటికి వెళ్లి ప్రచారంలో నిర్వహించారు.తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్య,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టి,విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఓట్లను అభ్యర్తించారు.ఈసందర్భంగా నాయకులు చిట్ల పల్లి రామచంద్ర రెడ్డి, మధు సుధన్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,బొల్లం రాఘవేంద్ర రెడ్డిమణిక్ రెడ్డి,శివారెడ్డి,బిచప్ప,గోపాల్,వాజిద్,శివాజీ యూత్ సభ్యులు,అంబ భవాని యూత్ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్ రెడ్డి ఇంటింటా ప్రచార



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం రాజకీయ వాతావరణం వేడెక్కింది.గత కొన్ని రోజుల కింద నామినేషన్ లు ప్రక్రియ ముగిసిన తరుణంలో నిన్న సర్పంచి, వార్డ్ అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచారం జోరందుకుంది. వెంకటాపూర్ గ్రామంలో టీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి రాజేందర్ రెడ్డిరెడ్డి గ్రామంలో వివిధ వార్డులలో టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఓటర్లను కలిసి తన కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమేష్ పార్వతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిన యువకులు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సమక్షంలో కండువాలు వేసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఎమ్మెల్యే వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆకర్షించి వారు పార్టీ లో చేరినట్టు తెలిపారు.

## శోభాయ మానంగా శ్రీ సత్యసాయి ప్రేమ వాహిని యాత్ర



**కోడేరు, సూర్య న్యూస్:** శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి బాబా ప్రేమ వాహిని యాత్ర కొల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మీదుగా జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా ప్రేమ వాహిని యాత్ర నాగర్ కర్నూల్ జిల్లాలో ఆదివారం ప్రారంభమైంది. అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ నియోజక వర్గం నాగర్ కర్నూల్ నియోజకవర్గం అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గాల మీదుగా ఈ యాత్ర కొనసాగనుందని జిల్లా కన్వీనర్ గుబ్బ శంకర్ తెలిపారు. కొల్లాపూర్, కల్వకోల్, కోడేరు, గ్రామాల్లో సత్యసాయి బాబా ప్రేమ వాహిని యాత్ర వాహనానికి భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున హారతులతో స్వాగతం పలికారు. వాహనంతో బాజా భజంత్రీ భక్తి గీతాలు తో గ్రామంలో పెద్ద ఎత్తున భక్తులు ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం వరకు ఆయా గ్రామాల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించి వాహనాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో సాగనంపారు. అనంతరం జిల్లాలోని నాగర్ కర్నూల్, పాలెం, అచ్చంపేట, తిప్పాపూర్, కల్వకుర్తి మీదుగా శ్రీ సత్య సాయి బాబా ప్రేమ వాహినియాత్ర కొనసాగుతుందని జిల్లా అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్వీస్ కో కన్వీనర్ లక్ష్మణ్ బాపు కొల్లాపూర్ కన్వీనర్ శ్రీనివాసులు కల్వకోల్ కన్వీనర్ సత్యనారాయణ కోడేరు కన్వీనర్ రాఘవేంద్ర శర్మ తీగలపల్లి కన్వీనర్ వీరయ్య శెట్టి, శ్రీనివాసులు శెట్టి , యుగంధర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో జిల్లాకు మూడో స్థానం అభినందించిన మంత్రి, జిల్లా కలెక్టర్...



**మక్తల్ సూర్య న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్.జీ.ఎఫ్ అండర్ – 14 బాలుర క్రికెట్ పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అండర్ 14 బాలుర క్రికెట్ జట్టు మూడో బహుమతి సాధించింది. ఈ సందర్భంగా అండర్ – 14 క్రికెట్ జట్టు క్రికెటర్లకు రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింతగా రాణించి ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రయత్నించాలని వారికి సూచించారు. రాష్ట్ర స్థాయిలో అండర్ 14 క్రికెట్ పోటీల్లో మూడవ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో జరిగే పోటీలలోనూ చక్కటి ప్రతిభ చాటి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జట్టు ఎంపికలో,రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలవడంలో తన వంతు కృషి చేసిన డివైఎస్ఓ శెట్టి వెంకటేష్ ను కూడా కలెక్టర్ అభినందించారు.

## పారుపల్లి ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి బంగారు సత్తి



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలో ప్రజలు ఆదరించి ఓటు వేసి గెలిపించిన వెంటనే అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని సర్పంచ్ అభ్యర్థి బంగారుసత్తి తెలిపారు. ఆదివారం మండలంలో ఉన్న పారుపల్లి గ్రామ పంచాయతీలోని జోరుగా ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం ఘనంగానిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రతి వీధిలో ఇంటింటికి తిరిగి ప్రజలు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆ గ్రామంలో.. సర్పంచ్ కు మాత్రమే ఎన్నికలు

**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామపంచాయతీలో కేవలం సర్పంచ్ ఓటింగ్ మాత్రమే జరగనున్నది. శనివారం అభ్యర్థుల దరఖాస్తులు ఉపసంహరణ సందర్భంగా అనూహ్య సంఘటన చోటు చేసుకున్నది. గ్రామస్తులు అందరూ ఐక్యమత్యంతో గ్రామ సర్పంచుతో ఏకగ్రీవం చేసుకోవాలని మాట్లాడుకున్నారు. పోటీ చేసిన అభ్యర్థులకు చర్చించుకున్నారు. శనివారం సర్పంచ్ కు పోటీ చేసిన అభ్యర్థులలో భరత్ కుమార్ అనే యువకుడు కనిపించకుండా అదృష్టమయ్యాడు. దీనితో గ్రామస్తులు శనివారం రాత్రి వరకు ఎదురు చూశారు రాకపోవడంతో పోటీ ,ఓటింగ్ అనివార్యమైంది. ఈ సందర్భంగా గ్రామస్తులు భారత్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 14న ఓటింగ్ ప్రక్రియ కొనసాగనున్నది.

## ఏకగ్రీవ ఎన్నికైన వారికి గ్రామస్తుల అభినందనలు




**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఏకగ్రీవం కావడంతో నూతనంగా ఎంపికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. సర్పంచ్ గా నడిమేటి లక్ష్మన్న, ఉప సర్పంచ్ గా ఎద్దుల ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ... ఏకగ్రీవానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు .నిరంతరం ప్రజాసేవకు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రముఖులు, పెద్దలు, ప్రజలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభాల గురించి చేస్తే చర్యలు తప్పవు.. ఉండవెల్లి ఎస్ఐ శేఖర్..



**సూర్య ఉండవల్లి న్యూస్ :** ఈ నెల 17న మూడో విడత ఓటు నమోదు లో అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఉండవెల్లి ఎస్ఐ శేఖర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామాన్ని సందర్శించి. అక్కడ ఉన్న ఓటర్లకు అవగాహన కల్పించారు. ఎన్నికల నిబంధనలను ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు వారి పేర్కొన్నారు. అభ్యర్థులు ఓటర్ల నిబ్బందులు కలిగించకుండా. ప్రచారం చేసుకోవాలని వాళ్ళు సూచించారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ ఉంటుందని అతి క్రమమునకు చేస్తే ఉపేక్షించేది లేదని హరిశ్చరించారు ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పోటీ అభ్యర్థులు ఓటర్లు స్థానికులు పాల్గొన్నారు.

## యువత కు స్ఫూర్తి సూరజ్ సుతారి భక్తుల కోసం బోరు వేయించిన సూరజ్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన సూరజ్ సుతారి సమాజ సేవకు నడుంబిగించింది యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. శాంతినగర్‌లో ఉన్న శివాలయం ప్రాంగణంలో బోరు వేయించి నీటి సదుపాయం కల్పిస్తూన్నాడు బీజేపీ నాయకుడు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి తనయుడు సూరజ్ సుతారి సేవాభా వంతో ముందుకు వచ్చిన ఆయువకుని చర్యను స్థానికులు ప్రశంసిస్తున్నారు. మత్తు పదార్థాలకు బానిసల వుతున్న నేటి యువత ఇలాంటి సేవా, భక్తి మార్గంలో నడుస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపదుతున్నారు. దేవాలయ ప్రాంతానికి త్రాగునీటి అవసరాన్ని గుర్తించి ముందడుగు వేసిన సూరజ్ సమాజ సేవలో తన బాధ్యతను చాటుకున్నాడని పేర్కొన్నారు. యువత సమా జానికి ఉపయోగపడే కార్య క్రమాల్లో పాల్గొనాలని ఇదో మంచి సందేశంగా నిలిచిం దని పెద్దలు వాపోతున్నారు. శివాలయం వద్ద ఏర్పడిన నీటి సౌకర్యం భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యువక మండల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం

**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ పట్టణ కేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక మరియు మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో మరికల్ గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రతి సర్పంచ్ అభ్యర్థి తమ అభిప్రాయాలను గెలిచిన తర్వాత గ్రామ అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు.గ్రామ భవిష్యత్తు కోసం ఎవరు గెలిచినా పరస్పరం కలిసి పనిచేస్తామని అన్ని నాయకులు హామీ ఇచ్చారు.ఇది గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా యువకులు, మేధావులు గ్రామ ప్రజలు అభ్యర్థులకు ప్రత్యేకంగా విద్యా వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.ముఖ్యంగా స్టడీ స్కిల్స్ డెవలప్‌మెంట్ సెంటర్స్ సాంకేతిక విద్యా కళాశాల జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని అభ్యర్థులను కోరుతూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు ఈ విద్యాసౌకర్యాలు అత్యంత అవసరమని గ్రామ ప్రజలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పాలమూరు అధ్యయన వేదిక మరియు మరికల్ యువక మండలి కీలక పాత్ర పోషించాయి. శాంతియుతంగా స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశం గ్రామ ప్రజల నుంచి విశేష స్పందనను పొందింది. మరికల్




పట్టణ కేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక మరియు మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో మరికల్ గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల అభ్యర్థులు అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

## ఆశీర్వదించండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.. కుర్మిద్ద సర్పంచ్ అభ్యర్థి రాచకొండ విజయభాస్కర్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ఆశీర్వదించండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కురుమిద్ద సర్పంచి అభ్యర్థి రాచకొండ విజయభాస్కర్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు విజయభాస్కర్ తెలిపారు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని విజయభాస్కర్ పేర్కొన్నారు, గతంలో ఉప సర్పంచ్ గా ప్రజలకు ఎన్నో సేవలు అందించానని మీ బిడ్డగా మళ్లీ ముందుకు వస్తున్నానని సర్పంచిగా ఆశీర్వదించాలని ప్రజలను వేడుకున్నారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని విజయభాస్కర్ వివరించారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వెన్నుదన్నుగా ప్రజల వెంట ఉంటున్నట్లు భాస్కర్ పేర్కొన్నారు, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు, ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి రాచకొండ విజయభాస్కర్ కోరారు.

## అప్పాపూర్ పెంట సర్పంచిగా నిర్మల శివమ్మ ఏకగ్రీవం

**లింగాల, సూర్య న్యూస్:** మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ పెంట సర్పంచ్ (ఎస్టి మహిళ) ఒకే నామినేషన్ దాఖాలు కావడంతో ఏకగ్రీవమైంది. అదేవిధంగా 8 వార్డులకు కూడా ఏకగ్రీవం అనివార్యమైంది. అప్పాపూర్ పెంట పరిధిలోని కృష్ణ నది సమీపంలో గల ఈర్ల పెంట కు చెందిన నిమ్మల శివమ్మ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయింది. 8 వార్డులకు తోకల బాలగుర్వయ్య, నిమ్మల రేణుక, పోకల బాలమ్మ, నిమ్మల నీలవేణి, పోకల జగదీశ్, పోకల గుర్వయ్య, సగుల్ల ఎల్లమ్మ, నిమ్మల బాలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అయితే ఈనెల 9న ఉపసంహరణ అనంతరం మధ్యాహ్నం 3 గంటల తర్వాత అధికారులు అధికారరికంగా ప్రకటించనున్నారు.

---

# క్రీడాకారులకు మెడల్స్ అందించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, వనపర్తి జిల్లా ఇంచార్జ్ విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ఆదివారం ఆదివారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నుండి వెంకటామ్ పల్లి వరకు బాలికలకు ఐదు కిలోమీటర్లు, బాలురకు ఎనిమిది కిలోమీటర్లు సైకిల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బి.గోపాలం మెడల్స్ ను అందజేసి అభినందించారు.గెలుపొందిన బాలికలు,శశి ప్రియ, మీనాక్షి, ఇందు, చందిన, ప్రవస్తి, జ్యోతి, సంజన ,పూజ ,సంగీత బాలురు,రాము, ఉదయ్, రక్షిత్ ,యశ్వంత్, వీరందరూ రాష్ట్రస్థాయి సైకిలింగ్ పోటీలకు ఎంపికైనట్లు బి.గోపాలం తెలిపారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సైకిల్ అసోసియేషన్ ఇంచార్జ్ బి.గోపాలం, పీఈటీలు చిట్టెమ్మ ,దేవేందర్ పాఠశాల ఏఎన్ఎం వెంకటమ్మ, సహాయకులు రజిత, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు. వనపర్తి జిల్లా స్థాయి సైకలింగ్ పోటీలను సొంత ఖర్చులకు బి.గోపాలం నిర్వహించారు.

## అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి... ముంగిమల్ల సర్పంచ్ అభ్యర్థి సుధాకర్ గౌడ్..



**కోస్గి సూర్య న్యూస్:** ముంగిమల్ల గ్రామ పంచాయతీ అభివృద్ధికి పాటుపడుతానని సర్పంచ్ గా తనకు అవకాశం కల్పించాలని సర్పంచ్ అభ్యర్థి సుధాకర్ గౌడ్ అన్నారు.ఆదివారం గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.ముంగిమల్ల గ్రామ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కోస్గి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్ కు మద్దతుగా ప్రజలను కలిసి అభివృద్ధి కావాలంటే సుధాకర్ గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుడుం శ్రీనివాస్, మాస్టర్ శ్రీనివాస్ బాలేష్, ఇద్రిస్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పడమటి ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మక్తల్ లోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారంసెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ రఘువీర్ యాదవ్ వారి మిత్రులు ఆంజనేయ స్వామి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## సానుభూతి పొందాలని తప్పుడు ఆరోపణలు కాంగ్రెస్ నాయకులు




**గోపాలపేట సూర్య :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే టిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి సానుభూతి పొందాలనుకోవడం సిగ్గుచేటుగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచ్ అభ్యర్థి సువర్ణలు విమర్శించారు ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గోపాల్పేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన స్వప్న దరఖాస్తులోనే నిజాలు పక్కన పెట్టారని అలాంటి వారు మోసాపూరితంగా ఆరోపణలు చేయడం ఎంతవరకు సమాజం అని అన్నారు ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని బాధ్యతగల వ్యక్తిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరారు స్క్రూటీన రోజు అభ్యర్థి పై ఫిర్యాదు చేసామని అవసరమైతే ఈ విషయంపై కోర్టుకు వెళ్తామని అన్నారు వాస్తవాలను కరపత్రాల ద్వారా ఇంటింటికీ పంచుతామని వివరించారు మండలంలో విలువలతో కూడిన రాజకీయం చేశానని అవినీతి రాజకీయాలు చేయలేదని నాపై నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని సత్య శీలా రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ నాయకులు శేఖర్ సంజీవ్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం

## బి సర్పంచ్ అభ్యర్థి ప్రశాంతి కిరణ్.



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయమని ఆత్మకూరు మండలం రేచింతల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ప్రశాంతి కిరణ్ అన్నారు. ప్రస్తుతం ఎస్సీ మహిళా రిజర్వ్ కావడం జరిగింది. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలో నుండి గుడిమల శివాలయం వరకు రోడ్డు, సర్పంచ్ వేతనం నుండి ప్రతి ఆరు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు ఏర్పాటు ,గుడి గోపురం ఏర్పాటు, లో లెవెల్ బ్రిడ్జి,పాఠశాల బిల్డింగ్ ,పెద్ద కాలువ లైనింగ్, ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, గ్రామంలో డ్రైనేజీ ,సిసి రోడ్లు నిర్మాణాలు,నీటి సౌకర్యం మరియు గ్రామ పంచాయతీకి ప్రెజర్ బాక్స్ ఏర్పాటు ,మొదలగు ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామస్తులు సహకరించి ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాశీంనగర్ ఎర్రగట్టు తండా బిఆర్ఎస్ నాయకులు



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి మండలం కాశీం నగర్ ఎర్రగట్టు తండాకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఎర్రగట్టు తండాకు చెందిన 10 మంది బిఆర్సి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ రేవల్లి రాములు, గ్రామ అధ్యక్షుడు బాలు నాయక్, శేఖర్, మార్కెట్ డైరెక్టర్ గోపాల్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రంగదాసు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవే నా లక్ష్యం..గ్రామ అభివృద్ధే మా ధ్యేయం..

**- ప్రచారంలో ముందంజలో సర్పంచ్ అభ్యర్థి సీబీ వెంకటేష్..**



**కోస్గి సూర్య న్యూస్:** యువకుడు సామాజిక దృక్పథం కలిగిన నాయకుడు గ్రామ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఎన్నికల బరిలో నిలిచిన యువ నాయకుడు సీబీ వెంకటేష్ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో వినూత్నంగా దూసుపోతున్నారు. చెన్నారం సర్పంచ్ స్థానం ఎస్సి కి రిజర్వుడు కావడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచాడు.గ్రామ భవిష్యత్తుకు,అభివృద్ధికి ఒక్క ఓటుతో చరిత్రను తిరగ రాసేందుకు చెన్నారం గ్రామ ప్రజలు తనకు అవకాశం కల్పించాలని ఓటర్లను వేడుకున్నారు.చెన్నారం అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేస్తూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తనను గెలిపించిన వేంటనే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పిస్తానని,గ్రామానికి వైకుంఠ రథం,కేవలం 5 రూపాయలకే 20 లీటర్ల ఫ్యూరీ ఫైడ్ మంచి నీళ్ళు అందిస్తానని తెలిపారు.స్వతంత్ర అభ్యర్థి వెంకటేష్ తన భార్య మంగమ్మ తొ కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి గెలిపించాలని అభ్యర్థించారు.గ్రామంలో ఉన్న కట్టుబాట్లను గౌరవిస్తూ అందరి మన్ననలు పొందే విధంగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతానని అభ్యర్థి సీబీ వెంకటేష్ తెలిపారు.ఈసందర్భంగా ప్రచారంలో గ్రామ యువత, మహిళలు,పెద్దలు పాల్గొన్నారు.

# రామమ్మపేట గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**- సర్పంచును సన్మానించిన ఎమ్మెల్యే తూడిమెగారెడ్డి**

**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రంలో రామమ్మపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి పద్మమ్మ ను ఏకగ్రీవంగా గ్రామ ప్రజలు. ఎన్నుకున్నందుకు ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సర్పంచ్ పద్మమ్మను శాలువా. పులదండలతో సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. రామమ్మ పేట గ్రామం ఏకగ్రీవమైనందున ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలను ఇచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు కార్యక్రమంలో రామమ్మపేట గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, మధు, నాగేంద్రం ,నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, సత్య రెడ్డి, భాస్కర్



తోపాటు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్. దయాకర్ రెడ్డి. రంజిత్. కార్యకర్తలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆదరణ

**- 10 గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవ విజయాలు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అభినందన**



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలో జరిగిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేశారు. అయిజ, వడ్డేపల్లి, రాజోలి మండలాల్లోని మొత్తం 10 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. అయిజ మండలంలో గుడిదొడ్డి, రాజాపురం, కుర్వపల్లి, జడదొడ్డి, కిస్తాపురం గ్రామాలతో పాటు టిటి సర్పంచులు, టిటి దొడ్డి ఉప సర్పంచ్ స్థానాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులను ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రజా పరిపాలన, గత రెండేళ్లలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, రైతు బీమా, రైతు భరోసా, ఉచిత బస్సు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు నచ్చడం వల్లే ఈరోజు ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులను ప్రజలు గెలిపించుకుంటున్నారని అన్నారు. అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం వేణు సోంపురం నుండి చిన్న తాండ్రపాడు వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు ప్రత్యేక జీవో తీసుకువచ్చామని, ఉండవల్లి మండలం కంచిపాడు గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాలకు కోటి రూపాయలు, తన స్వగ్రామమైన చిన్నతండపాడు పాఠశాలకు కోటి రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ఇంకా అనేక చోట్ల బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, అంగన్వాడీ బిల్డింగులు, గ్రామ పంచాయతీ భవనాలు వంటి వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.



దురదృష్టవశాత్తు తాను ఓడిపోయినప్పటికీ, అలంపూర్ ప్రజలను ఏనాడు ఓడిపోనివ్వనని, నాటి నుంచి నేటి వరకు అలంపూర్ అభివృద్ధి, శ్రేయస్సు కోసమే పోరాటం చేస్తున్నానని సంపత్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు ఆల్రెడీ ఒకసారి నష్టపోయారని, మళ్లీ స్థానిక ఎన్నికల్లో వాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోయి, గ్రామాలకు అభివృద్ధిని దూరం చేసుకోకూడదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందితే, ఆ గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డిగ్రీ కళాశాల, ఏడు రెసిడెన్షియల్ స్కూళ్లను, బీసీ హాస్టల్‌ను తీసుకురావడానికి కృషి చేశానని, విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి చదువుకున్నవాడిగా కృషి చేశానని, ఇంకా చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పేదలకు కావలసిన కూడు, గూడు కావాల్సిన వాటిని బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లపాటు విస్మరించిందని విమర్శించారు. ఈ ప్రాంత ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సెంటిమెంట్ కారణంగా అలంపూర్ ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే గెలుపొందినప్పటికీ అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఏ మాత్రం కృషి చేయడం లేదని మండిపడ్డారు. తాను ఇప్పటివరకు ఈ ప్రాంత అభివృద్ధికై మంత్రులు, సీఎంల చుట్టూ తిరిగి రెండేళ్లలో తెచ్చిన జీవో కాపీలను మీడియా ముందు చూపించడమే ఇందుకు నిదర్శనమని స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికలలో అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని, మీ ప్రాంత అభివృద్ధికి భాగస్వామ్యం అయ్యేలా ఎన్నుకోవాలని సంపత్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, అయిజ మండల అధ్యక్షులు కురువ జయన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకపురం రాముడు, మద్దిలేటి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సంగీతను సన్మానించిన ఎమ్మెల్యే



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పుట్టోనిపల్లితండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా సంగీత అంగూర్ నాయక్‌ను పుట్టోనిపల్లితండా, కొత్తకుంటతండాల ప్రజలు ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం ఆమె జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిని ఎమ్మెల్యే నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంగీతం అంగూర్ నాయక్ ను సన్మానించడం జరిగింది. ఆమె తండాలలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పుట్టోనిపల్లి అభివృద్ధి కొరకు ఎస్డిఎఫ్ నిధులనుండి రూ. 20లక్షలను మంజూరు చేయడం జరిగింది. అలాగే తండాలోని విద్యుత్ సమస్య పరిష్కారానికై 25కెవి ట్రాన్స్ఫారంను, విద్యుత్ స్తంభాలను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఏకగ్రీవమైన సర్పంచుల గ్రామాలకు నిధులను కేటాయిస్తామని, నియోజకవర్గంలోని ప్రజలందరూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవం చేసే విధంగా ఆలోచన చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హరలింగం, మంగేష్ నాయక్, అంగూర్ నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం




**కోయిలకొండ సూర్య న్యూస్ :** గ్రామంలో నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి రవి యాదవ్ తెలిపారు. ఆదివారంమండలంలో ఉన్న మల్కాపూర్ గ్రామపంచాయతీ లోని ఇంటింటికి తిరిగి జోరుగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించానని ఆయన తెలియజేశారు. ప్రజలు ఆదరించి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, గ్రామస్తులు ,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కు భారీగా వరి ధాన్యం

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం ఒక్కరోజు భారీగా 30,239బస్తాల వరి సన్నరకం(ఆర్ఎన్ఆర్) ధాన్యం రావడం జరిగింది. క్వింటాకు గరిష్టంగా రూ. 2,812ధర లభించగా, క్వింటాకు కనిష్టంగా రూ. 1,860ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## గెలిపించండి అభివృద్ధి చేస్తా

### - గాజులపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి చక్కేరి పద్మ



**పాలమూరు సూర్య న్యూస్ :** సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటు పడతానని గాజులపేట సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చక్కేరి పద్మ అన్నారు. ఆదివారం గాజులపేట గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. దుర్గంధం వెదజల్లుతున్న బొక్కల ఫ్యాక్టరీ తొలగిస్తామని, జాతీయ రహదారి నుండి గ్రామానికి వచ్చే రోడ్డు బాగు చేయిస్తామని, వలసలు నివారించి ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు శేఖర్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మండలంలో 11 పంచాయతీలకు ఎన్నికలు




**ఆత్మకూరు మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలకు గాను రెండు గ్రామపంచాయతీలో ఏకగ్రీవం కావడంతో 11 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నట్లు ఎంపీడీవో శ్రీపాద ఏపీవో శ్రీరామ్ రెడ్డి తెలిపారు. సర్పంచ్ పదవికి 38 మంది బరిలో ఉన్నారు ఆరేపల్లి గ్రామంలో 10 వార్డులు ఏకగ్రీవం కాగా సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన 87 వార్డు సభ్యులు పోటీలో ఉన్నారు. తిప్పడం పల్లిలో 3 గురు పోటీలో ఉన్నారు, దిండి సుచరిత ,నాగరాణి ,బి నీలావతి, పిన్నంచర్ల లో 4 గురు దేవర్ల లక్ష్మి ,ఎన్ రజిత భాయి ,ఎం విజయలక్ష్మి, లక్ష్మీ, మూలమల లో 5గురు పోటీలో ఉన్నారు. కావలి మాసన్న, జూరాల రంగారెడ్డి ,బుడ్డన్న గారి వెంకటన్న, పి విష్ణువర్ధన్ రెడ్డి, సైకా అడివన్న, రేచింతలో 5 గురు పోటీలో ఉన్నారు, అనిత ,కోస్గి చేన్నమ్మ ,బి జ్యోతి ,పుష్పమ్మ ,బి ప్రశాంతి, తుంపల్లి లో 4 గురు కుమ్మరి సమత ,గొంది ఉమా, గోవిందమ్మ ,జి భావన, కత్తెపల్లి 3 కురువ భాష, గొల్ల కొండన్న ,దోమ శ్రీనివాస్ రెడ్డి, బాల కిష్ట పురం 5 గురు చిన్న హుస్సేన్ , గంగ్యా, కే మాసన్న ,కే రమేష్ నాయక్, సత్తన్న, జూరాల 2 పోటీలో ఉన్నారు కావాలి రామదాస్ ,హరిజన గుడిసె నడిపి నరసింహులు, ఆరేపల్లి 2 పోటీలో ఉన్నారు జనలీల భరత్ కుమార్ ,వడ్డే వాట రామచంద్రయ్య ,దేవరపల్లిలో 3 గురు పోటీలో ఉన్నారు కావాలి పద్మ ,టి వెంకటమ్మ, వెంకటేశ్వరమ్మ , మొట్లంపల్లిలో 2 పోటీలో ఉన్నారు పద్మ ,పూర్ణిమ భాయ్, ఈనెల 14న ఓటింగ్ జరగనున్నది.

# గోటూరు విజయలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### - డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



**పాలమూరు సూర్య న్యూస్:** అల్లిపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గోటూరు విజయలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. గోటూరు విజయలక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని అల్లిపురం గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ నాయకులు బేదుల్లా కొత్వాల్, ఆనంద్ కుమార్ గౌడ్, ఇతర సీనియర్ నాయకు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని, ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు, ఉపాధి, విద్య, వైద్య, సదుపాయాలు వంటి గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫనీంద్ర గౌడ్, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా



**పాలమూరు సూర్య న్యూస్:** ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అల్లిపూర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థి ఈ.శైలజ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా యువకులు, మహిళలు, అభిమానులు కార్యకర్తలతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామంలో కులమత వర్గ విభేదాలు లేకుండా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీటి సదుపాయం ఏర్పాటు చేసి పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని, ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# గాజులపేట గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు ఆశీర్వదించండి



**పాలమూరు సూర్య న్యూస్ :** గాజులపేట గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఆశీర్వదించాలని బిజెపి అభ్యర్థి కోస్గి నారాయణమ్మ గ్రామ ప్రజలను కోరారు. ఆదివారం గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమను గెలిపిస్తే గ్రామంలోని రోడ్లు డ్రైనేజీల నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. నేషనల్ హైవే నుండి గ్రామానికి వచ్చే రహదారిని వెంటనే బాగు చేస్తానని తెలిపారు. మహబూబ్నగర్ కు 10 కిలోమీటర్ల దూరం, బెంగుళూరు జాతీయ రహదారికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రోడ్లు, డ్రైనేజీ, పాఠశాలలో కనీస మౌలిక వసతులు, తీవ్ర దుర్వాసనను వెద జల్లుతూ గ్రామ ప్రజలకు ఇబ్బందిగా మారుతున్న ఎముకల ఫ్యాక్టరీని తక్షణమే తొలగించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ కోస్గి సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కుంటి కేశవులు, బాలు, బిజెపి గ్రామ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు వాసికి డాక్టరేట్




**ఆత్మకూర్ /మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు శ్రీ బాబు దేవీదాస రావ్ కూతురు శ్రీమతి బాలా త్రిపుర సుందరి ఇంగ్లీషు లిటరేచర్ లో డాక్టర్ లభించింది. ఆంధ్ర ప్రదేశ్, పుట్టపర్తి సత్యసాయి జిల్లాలోని భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుండి ఆమె డాక్టర్ అందుకోనున్నారు. శ్రీమతి డాక్టర్ శిరీష ఇరువురి గారు గైడ్ గా ఆమె పరిశోధన చేసి సమర్పించిన వ్యాసాంగానికి ఈ డాక్టరేట్ లభించింది. వచ్చే జనవరిలో జరిగే యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. తన పరిశోధనకు సహకరించిన యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్ భరత్ లాల్ గారికి, ఛాన్సలర్ డాక్టర్ రూప వాసు దేవన్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. నాగ జ్యోతి గార్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బాలా త్రిపుర సుందరికి డాక్టరేట్ లభించడం పట్ల పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

సూర్య
6
సోమవారం
8 డిసెంబర్ 2025

# చౌదరిగూడ ప్రచారంలో ముందున్న మామిళ్ళ సబితా మల్లేష్ యాదవ్

శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : పంచాయతీ ఎన్నికల ప్రచారంలో శంషాబాద్ చౌదరిగూడ గ్రామంలో ఐదవ వార్డు అభ్యర్థి మామిళ్ళ సబితామల్లేష్ యాదవ్ ప్రచారం జోరందుకుంది. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో 5వ వార్డు సభ్యులు కనీసం ఒక సీసీ రోడ్లు కూడా వేయించలేని వాళ్ళు నేడు మరలా వార్డు సభ్యులుగా పోటీ చేయడం ప్రజలు గుర్తుంచుకుంటారని ఆమె అన్నారు. ఇలాంటి మాయగాళను పంచాయతీ పరిధిలోనికి రానివ్వకుండా నిరోధించాలంటే మీఅమూల్యమైన ఓటుని గ్యాస్ పొయ్యి పై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియచేశారు.




# చవాన్ ఆస్పత్రిలో కార్డియాలజీ యూనిట్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

## "బాలాపూర్ ప్రజలకు అత్యాధునిక గుండె చికిత్సలు అందుబాటులోకి..."







బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): చవాన్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన నూతన కార్డియాలజీ విభాగాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ శివాజీ చౌక్ సమీపంలో చహన్ హాస్పిటల్లో కార్డుయాలజీ అండ్ క్యాత్ ల్యాబ్ ను మాజీ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నేటి జీవనశైలీ, మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా వయస్సుతో సంబంధం లేకుండా గుండె వ్యాధులు పెరుగుతున్నాయని, వ్యక్తం చేశారు. గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో ఇప్పటివరకు నగరంలోని ప్రత్యేక ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వచ్చేదని పేర్కొన్నారు. ఇప్పుడు బాలాపూర్ పరిసర ప్రజలకు తక్షణ సేవలు అందించే ఆధునిక కార్డియాక్ యూనిట్ అందుబాటులోకి రావడం ఎంతో శుభపరిణామమని అన్నారు.కార్డియాలజీ ల్యాబ్ ద్వారా ఎన్నో ప్రాణాలు రక్షించబడతాయని, ఈ సేవలను ప్రజల ముందుకు తెచ్చినందుకు చవాన్ ఆస్పత్రి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు చవాన్ ఫ్యామిలీ సేవలను అభినందిస్తూ,

స్థానిక ప్రజలకు అత్యవసర కార్డియాక్ సేవలు సమీపంలోనే లభించడం గొప్ప ముందడుగని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ చహన్ దంపతులు, డాక్టర్ ఉదయ్ చహన్ దంపతులు, బంధుమిత్రులు, ఆస్పత్రి సిబ్బంది, ఎం ఎం సీ బీఆర్ఎస్ అధ్యక్షులు కామేష్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ చిగురింత శ్రీరామ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రఘునంద చారి, సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి,ఉపాధ్యక్షులు తిమ్మిన గిరీష్, కొప్పుల రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.బాలాపూర్ ప్రజలకు త్వరిత, నాణ్యమైన గుండె చికిత్సలను అందించే కేంద్రంగా చవాన్ ఆస్పత్రి కొత్త కార్డియాలజీ యూనిట్ నిలుస్తుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి : ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 7) : రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కష్టపడి పనిచేయాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో దేవునిఎర్రవల్లి వార్డు నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బీజేపీ పార్టీలో సామ విఠల్‌రెడ్డి, కరికె సత్యనారాయణ, చాకలి శంకరయ్య, హరిజన రామయ్య, సామ రాకేశ్‌రెడ్డి, హరిజన యాదయ్య, సామ దయాకర్‌రెడ్డి, సామ మహిపాల్‌రెడ్డి, ఎర్రవల్లి భూపాల్‌రెడ్డి, సామ మల్లారెడ్డి, చీర మహేందర్, సామ కరుణాకర్‌రెడ్డి, జూలూరి నరేందర్‌గౌడ్, మాణిక్యం, కరికె విజయ్ చేరారు. వారికి ఎంపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి ఎంపీ నిధులు రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాణిక్యరెడ్డి, నాయకులు శర్వలింగం, జయశంకర్‌గౌడ్, చీర శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, పత్తి సత్యనారాయణ, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, పాగా వెంకటేశ్, అభిషేక్‌రెడ్డి, మాణయ్య, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ రెబల్స్ నామినేషన్స్ ఉపసంహరించుకోవాలి...

## క్రమశిక్షణ మీరొద్దు, మాజీ జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యను సస్పెండ్ చేసిన బిఆర్ఎస్...



యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 7): క్రమశిక్షణ రాహిత్యం కారణంగా బిఆర్ఎస్ మాజీ జెడ్పిటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యను బి ఆర్ ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఆదివారం రోజు మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు క్రమశిక్షణ రాహిత్యం కింద చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు. 10 ఏళ్ళు పార్టీలో ఉండి, పార్టీ బలంతో పదవులు అనుభవించి,ఇప్పుడు పార్టీ కి వ్యతిరేకంగా పని చేస్తున్నారని, పార్టీ ఆదేశాల మీరి, ఇతర పార్టీ అభ్యర్థులకు సపోర్ట్ చేస్తూ పార్టీ క్యాడర్ ను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మండల స్థాయి లో పార్టీ పదవులు అనుభవించిన వారే మాల్ గ్రామ పంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కి ప్రచారం చేయకుండా, కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారం చేయడం కార్యకర్తల్లో గందరగోళం నెలకొల్పిందని, క్షమించని తప్పుగా భావించి వారిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతిల్లో బి ఆర్ ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థులు కాకుండా, పార్టీలోనే ఉండి పార్టీ టికెట్ ఇయ్యలేదని రెబల్స్ గా నామినేషన్ వేసిన అందరూ నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. పార్టీకి కట్టుబడి ఉండాలని, పార్టీ నియమాలు పాటించకపోతే చర్యలు తప్పవని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ క్యాడర్ దెబ్బతీయొద్దని, పార్టీ సపోర్ట్ చేసిన వ్యక్తులను గెలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

# కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

-శేరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి

-శేరిగూడ గ్రామ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 8) శంకర్పల్లి మండలంలోని శేరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి ఇంటింటి ప్రచారంలో దూకుడును పెంచారు. ప్రతి ఇంటికి వెళ్లి తమ కత్తెర గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, తమకు గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు.శేరిగూడ గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తాము గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా తాము కష్టపడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తమకు గ్రామ సర్పంచ్గా అవకాశం ఇస్తే మండలంలోని ప్రతి గ్రామం కన్నా శేరిగూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిచేలా కష్టపడతామని తెలుపుతున్నారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో శేరిగూడ గ్రామ సర్పంచ్ గా, తమ కత్తెర గుర్తుపై ఓటు వేసి తమకు శేరిగూడ గ్రామానికి అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థులను అభ్యర్థిస్తున్నారు. యువకులు తమ వెంట ఉండి తమకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా తాము కష్టపడతామని అన్నారు.

# మదనపల్లి పాతతాండ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

## సర్పంచ్ అభ్యర్థి వాక్డావత్ నీలం మోహన్ నాయక్

శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి పాతతండా మెరుగైన అభివృద్ధిని సాధించడానికి ప్రత్యేక కృషి చూపిస్తానని పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వాక్డావత్ నీలం మోహన్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గ్రామ ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం అన్ని విధాల చర్యలు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం తనదైన శైలిలో చర్యలు తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని ఆమె ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో వైస్ ఎంపీపీగా గ్రామాభివృద్ధి చూసి నన్ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటారని గ్రామ ప్రజలను కోరారు. నిరంతరం ప్రజలతో మమేకమై నిరంతరం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతున్న నాయకులను మదనపల్లి పాతతండా ప్రజలు అక్కున చేర్చుకుంటారని ఆమె అన్నారు. ఈనెల 11న జరిగే




సర్పంచ్ ఎన్నికల్లో పాతతాండ గ్రామ ప్రజలు నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

- మోకిలా తాండ సర్పంచ్ అభ్యర్థి లలితా రవి నాయక్
- తాండ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి

**శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 8):** శంకర్పల్లి మండలంలోని మోకిలా తండాలో సర్పంచ్ అభ్యర్థి లలితా రవి నాయక్ ఇంటింటి ప్రచారంలో దూకుడును పెంచారు. తాండలోని ప్రతి ఇంటికి వెళ్లి తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, తమకు తాండాను అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు. నగరానికి అతి తక్కువ దూరంలో గల మోకిలా తాండ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తాము గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా తాము కష్టపడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తమకు గ్రామ సర్పంచ్గా అవకాశం ఇస్తే మండలంలోని ప్రతి గ్రామం కన్నా తండను అభివృద్ధి పథంలో నడిచేలా కష్టపడతామని తెలుపుతున్నారు.

ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో మొకిల తండా సర్పంచ్ గా, తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమకు తాండాకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థులను అభ్యర్థిస్తున్నారు. యువకులు తమ వెంట ఉండి తమకు సర్పంచ్గా అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా తాము కష్టపడతామని అన్నారు.





# అభ్యర్థులూ.. ఖర్చు మించొద్దు

- నిబంధనలు పాటించకుంటే మూడేళ్లు పోటీకి నిషేధం




**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) :** పంచాయతీ ఎన్నికల బరిలో ఉంటున్న అభ్యర్థులు మితిమీరి ఖర్చుపెడితే ఇబ్బందులు పాలవుతారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకే సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారానికి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ, నిబంధనలకు అనుగుణం గా ప్రచారానికి ఖర్చు చేస్తున్నారా? అన్న విషయంపై వ్యయ పరిశీలకుల టీమ్‌లు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిశీలిస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకొనే అభ్యర్థులు నిబంధనల మేరకే ప్రచారంలో ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ప్రచారం వాహనాలకు తప్పనిసరిగా అనుమతి ఉండాలి.

**★ సర్పంచ్‌కు రూ. 2.50 లక్షలు..**

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారం ఖర్చు వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. 5 వేలకు పైగా జనాభా ఉన్న గ్రామంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు సర్పంచ్‌కు రూ. 2.50 లక్షలు , వార్డు మెంబర్‌కు రూ. 50 వేలు ఖర్చు పెట్టాలి. 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌కు రూ. 1.50 లక్షలు , వార్డు మెంబర్‌కు రూ. 30 వేలు ఖర్చు పెట్టాలని ఎన్నికల నిబంధనలు సూచిస్తున్నాయి.

**★ 45 రోజుల్లోగా...**

పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా పోటీ చేసే అభ్యర్థులు తప్పకుండా తమ ఖర్చుల వివరాలను అధికారులకు అందించాలి. నిబంధనల మేరకే ఎన్నికల ఖర్చు ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా ఖర్చులుంటే సదరు అభ్యర్థులను మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పనిసరిగా పై నిబంధనలు పాటించాలి.

# వీధి కుక్క దాడిలో 26 మందికి గాయాలు





**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)** పట్టణ కేంద్రంలో ఆదివారం వీధి కుక్క దాడి చేసి 26 మంది ని గాయపరిచినట్లు బాధితులు తెలిపారు. స్థానిక వెంకటేశ్వర ఆలయం నుండి జాతీయ రహదారిపై ఉన్న సాయిబాబా ఆలయం వరకు రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రయాణికులు, చిన్నారులు, పాదాచారుల పై దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచినట్లు వారు వివరించారు. వీధి కుక్క స్వైర విహారం దాడిలో ఆమనగల్లు పట్టణం తో పాటు కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు చెందిన వారు ఉన్నారు. గాయపడిన బాధితులు చికిత్స కోసం పట్టణంలోని ప్రభుత్వఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందారు. ఒకే ఒక్క శునకం పలువురిపై దాడి చేసి గాయ పరచడం తో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల బెడద ను పట్టణంలో నివారించాలని వారు కోరుతున్నారు.

# బీజేపి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

- గ్రామాలను అభివృద్ధికి పాటు పడండి
- ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**వికారాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 07):** స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతున్న సందర్భంగా వికారాబాద్ జిల్లాలో బీజేపి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని బీజేపి పార్టీ నాయకుడి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపి పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా స్థానిక ఎన్నికల నిర్వహించకపోవడంతో గ్రామాలు అస్తవ్యస్థంగా తయ్యారైనాయని తెలిపారు. అంతో ఇంతో గ్రామాలల పనులు జరుగుతున్నాయంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులు మాత్రమే నని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించడం లేదని పేర్కొన్నారు. గతంలో సర్పంచ్‌లు గ్రామాలలో తమ సొంత నిధులు ఖర్చు చేసి అప్పుల పాలైనారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో చాలా మంది అభ్యర్థుల సర్పంచ్‌కి పోటీ చేసేందుకు వెనుకడగు వేశారని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం సర్పంచ్‌ల ఖాతాలలో నేరుగా నిధులు సమకూర్చే విధానం తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం వారిక ఖాతాలలో ఉన్న డబ్బులను కూడా స్వాహా చేశారని అన్నారు. ఇప్పటి కూడా రైతులను ఆదుకునేది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు. ఏడాదికి ఒక్కొక్క రైతుకు 90 వేల మేరకు వివిధ రకాలుగా సహాయం అందిస్తుందన్నారు. అలాగే జిల్లాలో కోతుల బెడద చాలా ఎక్కువగా అయ్యిందని అందుకుగాను తను పార్లమెంట్లో కూడా కోతుల సమసయలను పరిష్కరించాలని విన్నవించడం జరిగిందన్నారు. అందుకు గాను కోతులను పట్టేందుకు ఒక వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వాహనం ఏ గ్రామంలో కోతులు ఉంటే ఆ గ్రామానికి వెళ్లి కోతులను పట్టుకొని వాటికి చికిత్స చేసి అడవి ప్రాంతంలో వదలడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు శివరాజ్, బీజేపి నాయకులు వడ్ల నందు, పాండు గౌడ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి ముప్పు : విగ్నేశ్వర్ రెడ్డి

- ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అవగాహన సదస్సు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్,7):** ఓటు చోరీ చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు అన్ని గ్రామాలలో సజావుగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా బీసీ సెల్ నేత మునికొండ శేఖర్ ఆధ్వర్యంలో పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ఓటు చోరీ విధానాలు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నాయని, ఈ చర్యలకు యువత ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు, విద్యార్థులకు ఓటు చోరీ వల్ల కలిగే దుష్పరిణామాలు, ప్రజాస్వామ్యంపై పడే భారం గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపడుతున్నట్టు తెలిపారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని మంగంపేట్ గ్రామానికి చెందిన నల్లోళ్ల గణేష్ (20) కుల్కచర్ల నుండి తన సొంత గ్రామం మంగంపేట్ వెళ్తున్న క్రమంలో శనివారం సాయంత్రం మండల పరిధిలోని ఘనపూర్ సమీపంలో బైకు అదుపుతప్పి చెట్టు పొదల్లో ఉన్న రాయిని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సమీపంలోనే ఉన్న సౌర్ల శ్రీకాంత్, రమేష్ గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు దాతల విరాళం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తరం ఖద్వారమైన ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో గల భోగ మహేశ్వరం నందు గల పంచాలింగాల స్వామి ఆలయము నందు ప్రతిష్టించే అమ్మవారి విగ్రహ దాత భాగ్యనగరం వాసి శ్రీ అరవపల్లి లక్ష్మీ నరసింహ ధర్మపత్ని శేషగిరి అమ్మ మరియు కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు విరాళం 1,12,000.00 (అక్షరాల లక్ష 12 వేల రూపాయలు) ఇట్టి విరాళమును పాలకమండలి చైర్మన్ శ్రీ బీరం మాధవ రెడ్డి మరియు పాలకమండలి సభ్యులకు అందజేశారు. అనంతరం దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి మరియు చందు శాస్త్రి, భరత్ శాస్త్రి, వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి శేష వస్త్రం తో సత్కరించారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా.

### కుర్మిద్ద సర్పంచ్ అభ్యర్థి పుల్ల గుర్ల కృష్ణారెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కురుమిద్ద గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కురుమిద్ద సర్పంచ్ అభ్యర్థి పుల్ల గుర్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు ఏ ఆపద వచ్చినా ప్రజల కు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారు. గత పాలకుల పాలనలో గ్రామంలో రోడ్లు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. తాను సొంత ఖర్చులతో గుంతలుగా ఏర్పడిన రోడ్లపై మట్టి పోయించి రోడ్లు బాగు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరడంతో దాతల సహకారంతో రూ. 30 లక్షలు సేకరించి మరో 20 లక్షలు తన సొంత ఖర్చులతో ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని కృష్ణారెడ్డి వెల్లడించారు. ఇవే కాకుండా ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని పేర్కొన్నారు, సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కృష్ణారెడ్డి తెలిపారు, తన పట్ల ప్రజలు నమ్మకం ఉంచి ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కృష్ణారెడ్డి ప్రజలను కోరారు.

## నిబంధనలు పాటించండి - శాంతియుత ఎన్నికలకు పోలీసుల పిలుపు

### - ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి




**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు ప్రతి ఓటరు, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నియమాలు పాటించాలని సబ్ఇన్స్పెక్టర్ జి. వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గొడవలు, మద్యం సేవించి తిరగడం, పుకార్లు ప్రచారం చేయడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం నేరమని హెచ్చరించారు.సమస్యలు ఎదురైతే ఈ నెంబర్లకు100, 8712657738, 8712665496 కు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక పహారాలు ఏర్పాటు చేశామని తెలిపారు.అభ్యర్థులు అనుమతుల్లో పేర్కొన్న పరిమితులలోనే ప్రచారం నిర్వహించాలనీ, డబ్బు%-%మద్యం పంపిణీ వంటి అక్రమాలు అభ్యర్థిత్వ రద్దుకూ దారితీస్తాయని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# రంగంలో ఎవరుంటారో, ఎవ్వరు తప్పుకుంటారో?

- 23 సర్పంచు స్థానాలకు 109 మంది,
- 206 వార్డులకు 501 అభ్యర్థుల దాఖాలు
- నామినేషన్ల ఉపసంహరణకై బుజ్జగింపుల పర్వం ప్రారంభం
- అప్పాపూర్ సర్పంచిగా నిమ్మల శివమ్మ తో సహా 8 వార్డులు ఏకగ్రీవం

**లింగాల, సూర్య న్యూస్:** మండలంలోని 23 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు 131 మందిలో 22 నామినేషన్లు తిరస్కరించబడ గా 109 మంది అభ్యర్థులు మిగిలారు.206 వార్డుల కోసం 520 మందిలో 19 నామినేషన్లు తిరస్కారణకు గురికాగా 501 మంది అభ్యర్థులు బిఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి పార్టీలు బలపర్చిన వారితో పాటు స్వతంత్రులు ఉన్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అధికారులు నామినేషన్లను పరిశీలిణ పక్రియ ముగియగా ఆదివారం తిరస్కరణకు గురైన అభ్యర్థులు అప్పీలకు అవకాశం ఇచ్చారు. ఇది ఇలా ఉండగా ఈనెల 9 మధ్యాహ్నం 3 గంటల నాటికి ఉపసంహరణ గడువు ఉండటంతో అప్పటి వరకు రంగంలో ఎవ్వరు ఉంటారో, ఎవ్వరు తప్పుకుంటారో తెలియని పరిస్థితి ఏర్పడింది. పలు గ్రామ పంచాయతీలలో పోటీ నుంచి తప్పించేందుకు పార్టీల పరంగా ప్రయత్నాలతో పాటు ఉప సంహరణకు కూడా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచ్ లలో గరిష్టంగా రాయవరం 11మంది నామినేషన్లు దాఖలు చేశారు. లింగాల 9,పద్మన్న పల్లి 8,సూరాపూర్ 8,ధారారం 5, దత్తారం, జీలుగు పల్లి, మగ్దుంపూర్, కొత్త కుంటపల్లి, బకారం గ్రామపంచాయతీలలో ఆరుగురు చొప్పున, శాయిన్ పేట,చెన్నంపల్లి, రాంపూర్, వల్లభపూర్ నాలుగేసి చొప్పున,అవుసలి కుంట, క్యాంపు రాయవరం, అప్పాయి పల్లి, శ్రీరంగాపురం, ఎం సి తండా, కోమటికుంట గ్రామ పంచాయతీ లలో మూడేసి చొప్పున అంబటిపల్లి, కెసి తాండ గ్రామాలలో రెండేసి నామినేషన్ వేశారు. అప్పాపూర్ పెంట నిమ్మల శివమ్మ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవం అనివార్యం కాగా 9న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అధికారులు ప్రకటించనున్నారు. వార్డు స్థానాలకు వస్తే లింగాల 14కు 50 నామినేషన్లు, సూరాపూర్ 10కు 39,పద్మన్న పల్లి 8కు 28,రాయవరం 10కు 27, కోమటికుంట 10 కు 26, అంబటిపల్లి 12వార్డులకు గాను 25,అవుసలికుంట10కు 23,అప్పాయి పల్లి 10కు 22, శాయిన్ పేట10కు 22, దారారం 10 కు 21,వల్లభపూర్ 8కు 21చెన్నంపల్లి 8 కు 20, కొత్త కుంట పల్లి 8కు 20,దత్తారం 8 కు 19,మగ్దుంపూర్ 8కు 19,శ్రీరంగాపురం 8 కు 18,బాకారం 8కు 18,క్యాంపు రాయవరం 8 కు 16, జిలుగుపల్లి 8 కు 16, రాంపూర్ 8కు 16, కేసీ తాండ 8కి 15, ఎంసీ తండా 6 కు 14 నామినేషన్ వేశారు. అప్పాపూర్ పెంట 8 వార్డులకు 8 నామినేషన్లు దాఖలు కావడంతో ఏకగ్రీవం అనివార్యం కాగా నామినేషన్ల ఉపసంహరణ ఈ నెల 9 మధ్యాహ్నం 3 గంటల తర్వాత అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి. - కలెక్టర్ విజయేంద్ర బోయి

**పాలమూరు సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లాలో గ్రామపంచాయతీలో ఓటరుగా ఉండి, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న, ప్రభుత్వ ఉద్యోగస్తులు, పోస్ట్ ద్వారా బ్యాలెట్ పొందు అవకాశము లేనివారు, పోస్టల్ బ్యాలెట్ వసతి వాడుకోలేని వారు,తమ ఫారం 14 తీసుకొని నేరుగా తమ ఓటు హక్కు ఉన్న మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రము వద్ద తమ ఓటు వేయవచ్చని కలెక్టర్ విజయెందిర బోయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో డిసెంబర్ 8వ తేదీన ఫేస్ 1లో ఎన్నికలు జరుగు గండీడు మహమ్మదాబాద్ నవాబుపేట రాజాపూర్ మండలాలకు సంబంధించి మహబూబ్నగర్ లలో ఉదయము 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత ఎంపీడీవో కార్యాలయము నందు ఈ అవకాశం ఉంటుందని తెలిపారు.మహబూబ్నగర్ జిల్లాలో, ఇతర మండలాల్లో ఎలక్షన్ విధులు నిర్వహిస్తూ, తమ సొంత మండలంలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగస్తులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## శిథిలావస్థకు చేరిన గిరిజన బాలుర వసతి గృహం : అధికారుల నిర్లక్ష్యంపై భగ్గుమన్న విద్యార్థి సంఘాలు





**ఐజ సూర్య న్యూస్ :** ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం (బోర్డింగ్) తీవ్రమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని, దీనిపై అధికారులు వెంటనే స్పందించి విద్యార్థుల కష్టాలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ మరియు టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల ఈ వసతి గృహాన్ని సందర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు అక్కడి దుర్భర పరిస్థితులను పరిశీలించారు. వసతి గృహ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి, సమస్యల వలయంతో ఉందని నాయకులు గుర్తించారు. ముఖ్యంగా, వర్షం వస్తే పైకప్పు నుంచి నీరు కారుతోందని విద్యార్థులు వాపోతున్నారు. తక్షణమే కొత్త భవనాన్ని నిర్మాణం చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. విద్యార్థులకు త్రాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రం చెడిపోయి నెలలు గడుస్తున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, స్నానాల గదుల (బాత్రూమ్స్) తలుపులు విరిగిపోయినా, కిటికీలకు వలలు (జాలీలు) లేకపోయినా సమస్యలు ఉన్నప్పటికీ పరిష్కారం వైపు కన్నెత్తి చూడని అధికారుల తీరుపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కేవలం చట్టం చూపుగా మాత్రమే సంక్షేమ శాఖ బోర్డింగ్‌లను సందర్శించడం జరుగుతుంది తప్ప, విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయడం లేదని విమర్శించారు. ఈ సందర్శన సమయంలో, నాయకులు విద్యార్థులతో కలిసి భోజనాన్ని పరిశీలించడం జరిగింది, అనంతరం వారితో కలిసి భోజనం చేసి వంట ఏజెన్సీ వారిని నాణ్యతగా వంట చేయాలని కోరడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వసతి గృహంలో ఉన్న సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హాలింపాష, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచ్లను వార్డు మెంబర్లను గెలిపించండి

### - ఎమ్మెల్యే కుచ్ కుల రాజేష్ రెడ్డి




**తెలకపల్లి సూర్య న్యూస్ :** ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు, మండలంలోని పర్వతాపూర్ గౌరారం గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థులు జనుంపల్లి కళావతమ్మ, బిరుదు మల్లీశ్వరి, వార్డు సభ్యుల తరపున ఎన్నికల ప్రచారం చేశారు, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే ఓటర్లను అభ్యర్థించారు, ఎమ్మెల్యేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బండ పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ అభ్యర్థిగా బిరుదు మల్లేశ్వరి రఘురాములు గ్రామ పెద్దలు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757